
E KABURU - Digital News Paper E-PAPER

# ఈ-కబురు

HAPPY NEW YEAR 2026

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం



అమ్మాయిలు.. పెళ్లికి తొందరొద్దు, చాలా లైఫ్ ఉంది!

» 5లో


హైదరాబాద్ (తేదీ) 01-01-2026 (వారం) గురువారం సంపుటి: 02 || సంచిక: 01|| పేజీలు–6 www.ekaburu.com



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 2026 కొత్త సంవత్సర శుభాకాంక్షలు (ఈకబురు)

‘టాక్సిక్’లో నయనతార. ఆకట్టుకుంటున్న లుక్

» 5లో



## కొత్త సంవత్సరం వేళ...

# అన్నదాత జాగారం...

- యూరియా కోసం ఎరువుల దుకాణాల ముందు అర్ధరాత్రి నుంచే క్యూ లైన్
- తెలంగాణలో కంటతడి పెట్టిస్తున్న రైతు కష్టాలు
- ఫెర్టిలైజర్ యాప్ పై భగ్గుమంటున్న రైతన్నలు



ఖమ్మం జిల్లాలో ఎరువుల దుకాణం ముందు కొట్టుకుంటున్న మహిళలు

ఈకబురు, హైదరాబాద్ : ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నను తెలంగాణలో కష్టాలు తప్పడం లేదు. ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటూ రోజంతా చెమటోడ్చి కష్టపడే రైతన్నకు పంటను కాపాడుకునే ఎరువుల కోసం జాగారాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు ప్రజలు కొత్త సంవత్సర వేడుకల్లో ఆనందంగా ఉండగా, దేశానికి అన్నం పెట్టే అన్నదాత మాత్రం ఎరువుల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. తెలంగాణలో రైతుల యూరియా క్యూ లైన్లు కంటతడి పెట్టిస్తున్నాయి. చలికి వణికిపోతూ... చంటి పిల్లలతో మహిళలు... కుటుంబ సభ్యులతో కలిసి రైతులు యూరియా కోసం క్యూలైన్లలో పడుతున్న కష్టాలు సోషల్ మీడియాలో దుమ్మురేపుతున్నాయి.

తరువాయి 2లో

## ఏపీ తలపెట్టిన ప్రాజెక్టులను

# అడ్డుకున్నాం



- హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ ఫైర్
- పోలవరం–బనకచర్ల పీఎఫ్ఆర్‌కి ఇంకాసూత్రప్రాయ ఆమోదమే లభించలేదు
- అది లభించే వరకు డీపీఆర్ తయారీ ప్రక్రియ చేపట్టవద్దంటూ ఏపీపై కేంద్రం ఆంక్షలు విధించింది
- అయినా ప్రాజెక్టును కేంద్రం ఆమోదించిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు

ఈకబురు, హైదరాబాద్ : పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫీజబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)కు సూత్రప్రాయ ఆమోదం లభించకుండా.. ప్రాజెక్టు డీపీఆర్ తయారీ ప్రక్రియను చేపట్టరాదంటూ కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) డిసెంబర్ 4న రాసిన లేఖలో ఏపీపై ఆంక్షలు విధించిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.
ఆ ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ ఇప్పటివరకు సూత్రప్రాయ ఆమోదమే తెలపలేదని చెప్పారు. అనుమతులు జారీ చేసినట్లు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎలా ప్రకటించారంటూ తప్పుబట్టారు. నిత్యం అబద్ధాలతో రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే హరీశ్‌రావు మరో శుద్ధ అబద్ధాన్ని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

తరువాయి 2లో

# దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగాలి

- సిగాచీ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- విచారణ పూర్తి చేసి అభియోగపత్రం దాఖలు చేయాలి
- పిల్‌లోని విచారణ ట్రయల్ కోర్టుపై ప్రభావం చూపదు

తరువాయి 2లో



# కొత్త సంవత్సరం.. కోటి ఆశలు

- జోరందుకున్న మద్యం, మాంసం విక్రయాలు
- కేక్‌లకు భలే గిరాకీ
- ఆనందోత్సవాల్లో మునిగి తేలిన యువత
- మార్కెట్‌లో న్యూ ఇయర్ సందడి



ఈకబురు, ఆసిఫాబాద్ : కొత్త సంవత్సరానికి కొంగొత్త ఆశలతో జిల్లా వాసులు స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. 2026కు స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు పట్టణంతో పాటు జిల్లావ్యాప్తంగా యువత కేరింతలతో హంగామా చేశారు. తమ ఆశలు ఫలించాలని, కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు. ఈ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పంటలు పండాలని రైతులు, వ్యాపారాలు వృద్ధి చెందాలని వ్యాపార వర్గాలు, వేతనాలు పెరగాలని ఉద్యోగులు, పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులు, ప్రజల్లో తమ పలుకుబడి పెరగాలని రాజకీయ నాయకులు.. ఇలా ఎవరికి వారు తమ ఆశలు. ఆశయాలు నెరవేరాలని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

## తెలంగాణ పోలీస్ శాఖకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక పథకాలు

ఈ-కబురు, హైదరాబాద్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖకు అనేక ప్రత్యేక పథకాలను ప్రకటించింది. పోలీస్, విజిలెన్స్, ఏసీబీ, ఫైర్ సర్వీసెస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి ఈ పథకాలు వర్తించనున్నాయి. విశిష్ట సేవలు అందించిన సిబ్బందిని గౌరవించేందుకు నగదు పురస్కారాలు, పింఛన్ పథకాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.




తరువాయి 2లో

# అసాంఘిక శక్తులకు

## అడ్డాగా అపెరల్ పార్క్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో తొండలు గుడ్లు పెట్టేలా మారింది
- పిచ్చి మొక్కలు, చెత్త పేరుకు పోయాయి..
- ‘వర్కర్ టు ఓనర్’కార్యక్రమం మూలన పడింది
- సంక్రాంతి తర్వాత 10 వేల మంది నేతన్నలతో మహాధర్నా



ఈకబురు, సిరిసిల్ల: దేశంలోనే ఎక్కడా లేని విధంగా నేత కార్మికులను యజమానులను చేసేందుకు రూ. 400 కోట్లతో బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల శివారులో నిర్మించిన అపెరల్ పార్క్.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చిమొక్కలు, చెత్తతో నిర్వహణ లేక పార్క్ తొండలు గుడ్లు పెట్టేలా మారిందని విమర్శించారు.
గతంలో సిరిసిల్లలో నేతన్న ఆత్మహత్యలకు చలించిపోయిన అప్పటి ఉద్యమనేత కేసీఆర్ రూ. 50 లక్షలను వారి సంక్షేమానికి అందించారని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చే దాకా ధైర్యంగా ఉండండి.. నేతకార్మికులను ఆదుకుంటామని మాట ఇచ్చి. ముఖ్యమంత్రిగా నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు బతుకమ్మ చీరల పథకాన్ని ప్రారంభించారని తెలిపారు.

తరువాయి 2లో

## పుతిన్ నివాసంపై దాడి..

# వీడియో విడుదల చేసిన రష్యా

ఉక్రెయిన్‌తో ఘర్షణలను ముగించే దిశగా ప్రయత్నాలు జరుగుతోన్న సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై దాడికి యత్నం జరిగింది . 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను ఉక్రెయిన్ ప్రయోగించిందని రష్యా విదేశాంగశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే.



తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి

# కొత్త సంవత్సరం వేళ...
# అన్నదాత జాగారం...

. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అర్ధరాత్రి నుంచి తెల్లవారి మధ్యాహ్నం వరకు రైతులు ఒక్క బస్తా యూరియా కోసం జాగారం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు యూరియా కోసం రొడెక్కి ఆందోళనలు చేస్తున్నారు. ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాలో బస్తా యూరియా కోసం రైతులు ఉదయాన్నే చలిలో నిద్రాహారాలు మాని ఎరువుల దుకాణాల ముందు క్యూ లైన్లలో బారులు తీరడం చూస్తే రాష్ట్రంలో పరిస్థితి కళ్లకు కడుతుంది. మరోవైపు యూరియా కోసం తీసుకువచ్చిన పెర్టిలైజర్ యాప్ రైతుల కష్టాలను మరింత ఎక్కువ చేసింది. యాప్ లో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలు రైతులను అర్ధరాత్రి షాపుల ముందు క్యూ కట్టిస్తున్నాయి.


ఖమ్మం జిల్లాలో ఎరువుల దుకాణం ముందు కొట్టుకుంటున్న మహిళలు


క్యూ లైన్ లో చంటి పిల్లలతో మహిళల తిప్పలు


వరంగల్ జిల్లాలో యూరియా కోసం భారీ క్యూ లైన్


చలిలో అర్ధరాత్రి యూరియా కోసం రైతుల పడిగాపులు

మొదటి పేజీ తరువాయి

## దర్యాప్తు నిష్పక్షపాతంగా
# సాగాలి



**హైదరాబాద్: సిగాచీ దారుణ ఘటనకు అసలైన బాధ్యులెవరో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాల్సిన బాధ్యత సర్కార్‌దేనని హైకోర్టు స్పష్టం చేసింది. తాము దర్యాప్తును నియంత్రించడం లేదని, విచారణ పూర్తి చేసి అభియోగపత్రం దాఖలు చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ పిల్ విచారణ ట్రయల్ కోర్టుపై ప్రభావం ఉంటుందని తాము భావించడం లేదని అభిప్రాయపడింది. తమ ముందున్న వాస్తవాల ఆధారంగా ట్రయల్‌కోర్టు నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించింది.**

అయితే, సర్కార్ నివేదిక, చట్టాలను విశ్లేషించేందుకు సమయం కావాలని అమికస్క్యూరీ కోరడంతో ధర్మాసనం విచారణ జనవరి 29కి వాయిదా వేసింది. పటాన్చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో జూన్ 30న సంభవించిన పేలుడు ఘటనలో 54 మంది మృతి చెందగా, 8 మంది ఆచూకీ ఇంకా లభించాల్సి ఉందని హైదరాబాద్ స్నేహపురి కాలనీకి చెందిన రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేసిన విషయం విదితమే.

ఫ్యాక్టరీలో భద్రతా నిబంధనలు లేకపోవడం, బాధిత కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లింపులో జాప్యం జరుగుతోందన్నారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'దర్యాప్తు గణనీయంగా పురోగతి సాధించింది. సిగాచీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో (నిందితుడు-2) అమిత్ రాజ్ సిన్హాను అరెస్టు చేశాం. ఇతర నిందితులు (3 నుంచి 7) పరారీలో ఉన్నారు. గల్లంతైన 8 మందిని కూడా మరణించినట్లుగా గుర్తించాం. వారికి కూడా మృతిచెందిన వారిలాగానే పరిహారం అందించే చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు రూ.22.30 కోట్ల పరిహారం పంపిణీ జరిగింది'అని చెప్పారు. దర్యాప్తునకు సహకారం అందిస్తున్నాం..

కంపెనీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'దురదృష్టకర సంఘటన జరిగిన వెంటనే అధికారులతో చర్చలు జరిపాం. మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి రూ. 42 లక్షలు చెల్లించడానికి అంగీకరించాం. తీవ్రంగా గాయపడిన కార్మికులకు రూ. 2 లక్షలు చెల్లించాం.

వారి పూర్తి వైద్య ఖర్చులనూ భరించాం. అరెస్టయిన ఎండీ, పరారీలోని నిందితులకు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయాల్సి వస్తే ట్రయల్ కోర్టుపై ఈ పిల్ ప్రభావం లేకుండా చూడాలి'అని కోరారు. పిటిషనర్ తరఫున న్యాయవాది వసుధా నాగరాజ్ వాదనలు వినిపిస్తూ.. కంపెనీ రూ.కోటి పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి రూ.42 లక్షలు మాత్రమే పంపిణీ చేస్తామని చెప్పడం సరికాదన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పుతిన్ నివాసంపై దాడి.. వీడియో విడుదల చేసిన రష్యా



ఈ నేపథ్యంలో బుధవారం ఆ దృశ్యాలు విడుదలయ్యాయి. రష్యా రక్షణశాఖ వాటిని బయటపెట్టింది. ఈ వీడియో ప్రారంభంలో కూలిన డ్రోన్ ఒకటి కనిపిస్తోంది.

నోవ్‌గొరోడ్ ప్రాంతంలో పుతిన్ (Putin) వ్యక్తిగత నివాసంపై ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారుజామున డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిందని రష్యా వెల్లడించింది (Russia). దీనిని ఉగ్రదాడిగా పేర్కొంది. ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్లను అన్నింటినీ నిర్వీర్యం చేశామని, నివాసానికి ఎటువంటి నష్టం కలగలేదని పేర్కొంది. ఉక్రెయిన్‌పై సరైన సమయంలో దాడిచేసే హక్కు తమకు ఉందని, శాంతి చర్చలకు విఘాతం కలిగించే దాడి అని విదేశాంగశాఖ మంత్రి లావ్రోవ్ హెచ్చరించారు. అయితే ఈ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ఖండించింది. ఇదంతా అవాస్తవమని పేర్కొనింది. కాగా.. అధ్యక్షుడి నివాసాన్ని లక్ష్యంగా చేసుకున్నారనే నివేదికలు తీవ్ర ఆందోళన కలిగించాయని భారత ప్రధాని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఘర్షణలకు ముగింపు పలకడం, శాంతి సాధనకు ప్రస్తుతం కొనసాగుతోన్న దౌత్య ప్రయత్నం అత్యంత ఆచరణీయ మార్గమని

మొదటి పేజీ తరువాయి

# కొత్త సంవత్సరం.. కోటి ఆశలు




2025కు వీడ్కోలు..

అనంత విశ్వంలో కాలచక్రపు పొత్తిళ్లోకి 2025 సంవత్సరం చేరిపోయింది. ఎన్నో తీపి చేదుగుర్తులను మనకు వదిలి మరలిపోయింది. ఆనందోత్సహాలను, నూతనోత్తేజాన్ని నింపి కొత్త అనుభూతుల్ని పంచేందుకు 2026 మన ముగింట నిలిచింది. గత చరిత్రతో కూడిన వర్తమాన అంశాల అనుభవాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపంలో అందించేందుకు నూతన సంవత్సరం వచ్చింది. ఈక్రమంలో డిసెంబరు 31ని చిరకాలం గుర్తుండి పోయే ఓ కమ్మని తీపిగుర్తుగా ఘనంగా జరుపుకోవడానికి పట్టణమంతా సిద్ధమైంది. వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్‌లో సందడిగా కనిపించింది. రాత్రి 12 గంటల సమయంలో వేడుకలు జరుపుకోవడానికి యువతతో పాటు అన్నివర్గాల ప్రజలు సంసిద్ధులయ్యారు. కళాశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో రాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు సిద్ధం చేసుకున్నారు.

**జోరుగా మాంసం, మద్యం విక్రయాలు..**

వేడుక అంటేనే జోష్, ఎంజాయ్. మధ్యాహ్నం నుంచే మాంసం విక్రయాలు కొనసాగగా మద్యం షాపుల వద్ద సందడి కనిపించింది. పార్టీలు జరుపుకోవడానికి వేదికలను వెతుక్కున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు విభిన్న వంటకాలను తెప్పించుకొని రుచులు ఆస్వాధించారు.

**వస్తువులు, కేకులకు భలే గిరాకీ..**

జిల్లా అంతా పలు చోట్ల ఏర్పాట్లు చేసిన కేకుల దుకాణాలు, బేకరీల వద్ద యువత, విద్యార్థుల సందడి కనిపించింది. వస్త్ర నిలయాలు, వ్యాపార సంస్థల వద్ద మహిళలు తమకు నచ్చిన వస్త్రాలు, వస్తువులు, రంగు రంగుల ముగ్గులను కొంటూ కనిపించారు. ద్విచక్రవాహనాలపై కుర్రకారు షికారు చేస్తూ హ్యాపీ న్యూయర్ అంటూ అరుపులతో ఎంజాయ్ చేశారు. జనవరి 1కి స్వాగతం చెబుతూ తమ ఇళ్లలోగిళ్లను రంగులమయం చేసేందుకు రంగులను, టపాసులను కాల్చడానికి పలు రకాల బాంబులు, తారాజువ్వలను కూడా కొనుగోలు చేశారు. దూర దేశాల్లో, పలు ప్రాంతాల్లో ఉన్న వారికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**పోలీసుల బందోబస్తు..**

న్యూ ఇయర్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీ, ఏఎస్పీల ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు

## తెలంగాణ పోలీస్ శాఖకు
# రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక పథకాలు

తెలంగాణ శౌర్య పథకం – నెలకు రూ. 500 పింఛన్ + రూ.10,000 నగదు

- మహోన్నత సేవ పథకం – రూ.40,000 ఒకేసారి నగదు
- ఉత్తమ సేవ పథకం – రూ.30,000 నగదు
- కటినా సేవ పథకం – రూ.20,000 నగదు
- తెలంగాణ సేవ పథకం – రూ. 20,000 నగదు

ఈ పథకాలు పోలీస్, ఫైర్, విజిలెన్స్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

సీఎం సర్వోన్నత పోలీస్ పథకం

న్యూ ఇయర్ డే సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక అవార్డులను కూడా ప్రకటించారు. CRO సెల్, ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన ఎస్ఐ మణీష్ కుమార్ లఖానీ విశిష్ట పోలీస్ సేవలకు గాను సీఎం సర్వోన్నత పోలీస్ పథకం అవార్డును అందుకున్నారు. ఈ అవార్డులో భాగంగా ఆయనకు రూ. 5 లక్షల నగదు బహుమతి ప్రదానం చేయబడింది.




# అసాంఘిక శక్తులకు
## అడ్డాగా అపెరల్ పార్క్

రూ.3,400 కోట్లతో రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు చీరను బతుకమ్మ పండగ కానుకగా అందించామని చెప్పారు. గతంలో రూ.7 వేల నుంచి రూ.8 వేలు పొందే నేత కార్మికులు బతుకమ్మ చీరల ఆర్డర్లతో రూ.15 వేల నుంచి రూ.20 వేలు పొందుతున్నారని వివరించారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలోని అపెరల్ పార్క్‌ను బుధవారం సందర్శించిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

**అద్భుత పథకాన్ని పక్కన పెట్టారు..**

'సిరిసిల్లలో మూడంచెల వ్యవస్థగా.. నిరుపేద కార్మికులు, మధ్యతరగతి ఆసాములు, పెట్టుబడిదారులైన యజమానులు ఉన్నారని కేసీఆర్ గుర్తించారు. క్షేత్రస్థాయిలో ఉన్న కార్మికులను సాంచాల (పవర్‌లూమ్స్)కు ఓనర్లను చేయాలనే అద్భుత ఆలోచనలతో రూ.400 కోట్లతో 200 ఎకరాల్లో 50 షెడ్లను నిర్మించామన్నారు.

ఆ షెడ్లకు నేత కార్మికులను ఓనర్లను చేసి, ప్రభుత్వ వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇవ్వడం ద్వారా శాశ్వత ఉపాధి కల్పించినట్లు అవుతుందని భావించాం. తొలి విడత 1,500 మంది నేతన్నలను ఓనర్లను చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. తిరుపూరు తరహాలో సిరిసిల్ల వస్త్రోత్పత్తి రంగంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించాం. కానీ దురదృష్టవశాత్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 'వర్కర్ టు ఓనర్'పథకం పక్కన పడింది..'అని కేటీఆర్ మండిపడ్డారు.

**బీఆర్ఎస్ హయాంలో అన్ని విధాలా 'ఆసరా'..**

'బీడీలు చేస్తే.. మహిళల ఆరోగ్యం పాడువుతుందని రాష్ట్రంలోని 4.50 లక్షల బీడీ కార్మికులకు బీఆర్ఎస్ హయాంలో ఆసరా పెన్షన్ అందించాం. వీరికి మెరుగైన ఉపాధి కల్పించేందుకు అపెరల్ పార్క్‌లో గ్రీన్‌నీడిల్, టెక్స్‌పోర్ట్ యూనిట్లను ఏర్పాటు చేశాం. ఆ రెండు యూనిట్లతో 2,500 మంది మహిళలకు రూ.8 వేల నుంచి రూ.12 వేలు ఉపాధి లభిస్తుంది. ఆ రెండు యూనిట్లకు బీఆర్ఎస్ హయాంలోనే ఒప్పందాలు జరిగాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క పరిశ్రమ సిరిసిల్లకు రాలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నేతన్నలకు ఉపాధి కల్పించాల్సిన వర్క్‌షెడ్లు ఇప్పుడు వడ్ల గోదాములుగా మారాయి. మరిన్ని యూనిట్లను గోదాములుగా ప్రైవేటు సంస్థలకు అమ్మేందుకు కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సంక్రాంతి తర్వాత సిరిసిల్లలోని 10 వేల మంది నేతన్నలతో అపెరల్ పార్క్‌లో మహాధర్నా చేస్తాం..'అని కేటీఆర్ హెచ్చరించారు.

ఈ అంశాన్ని అసెంబ్లీలోనూ ప్రస్తావిస్తానని అన్నారు. వర్కర్లను ఓనర్లుగా మార్చాలని, లబ్ధిదారులకు షెడ్లు, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

జాతివివక్ష ఘోరమైన నేరం

**డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి హత్యను ఖండించిన కేటీఆర్**

వివక్ష, అధికార దుర్వినియోగం కలిస్తే జరిగే ఘోర పరిణామాలకు ఆ ఘటన అద్దం పడుతోందన్నారు. 'ఈ ఘటనలో కేంద్ర ప్రభుత్వంపై నైతిక, రాజ్యాంగపరమైన బాధ్యత ఉంది. జాతి వివక్షతో కూడిన మాటలు, ప్రవర్తన, రెచ్చగొట్టే చర్యలను నేరంగా పరిగణిస్తూ కఠినమైన, స్పష్టమైన చట్టాలను తీసుకురావాలి. తక్షణ అరెస్టులు, విచారణ, శిక్షలు పడేలా చట్టంలో నిబంధనలు ఉండాలి'అని కేటీఆర్ నొక్కి చెప్పారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఈ-కబురు, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతున్నారని, నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు అనుకున్న పనులన్నీ విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేళ ప్రజలందరూ నూతన ఉత్సాహంతో తమ ప్రయాణాన్ని ప్రారంభించాలని సూచించారు. 2025వ సంవత్సరంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కరించామని, 2026 సంవత్సరంలో మిగిలి ఉన్న పనులను సైతం పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అత్యధిక నిధులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ, అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో ప్రారంభించాలని భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు :

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**ప్రజా సమస్యలపై గౌలిదొడ్డిలో పాదయాత్ర నిర్వహించిన గచ్చిబౌలి కార్పొరేటర్**



గౌలిదొడ్డి లో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



స్థానిక మహిళలను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న గచ్చిబౌలి కార్పొరేటర్

ఈకబురు, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో స్థానిక ప్రజా సమస్యలపై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బుధవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వీదుల్లో పర్యటించి అక్కడి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని స్థానికులు కార్పొరేటర్ ను కోరారు. ఈ విషయమై వెంటనే స్పందించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అక్కడే ఉన్న అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికులకు ఇబ్బందులు లేకుండా వెంటనే పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ, బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ బీజేపీ అధ్యక్షులు శివ సింగ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు కిషన్ గౌలి, సుమన్, ప్రకాశ్, గిరి, నర్సింగ్, గోపాల్, మణికంఠ, శ్రీశైలం, జిహెచ్ఎంసి వర్క్ ఇనిస్పెక్టర్ లక్ష్మణ్ తో పాటు స్థానిక నాయకులు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# ఏపీ తలపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకున్నాం



**కేంద్రానికి ఎన్నో ఫిర్యాదులు.. ఎంతో పోరాటం**

'గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలో మా ప్రభుత్వం నిష్క్రియాపరత్వంతో వ్యవహరించడం లేదు. మా పోరాటాల ఫలితంగానే బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం ఆంక్షలు విధించింది. గోదావరి జలాలను అక్రమంగా తరలించుకోవడానికి ఏపీ ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాం. మా ప్రయత్నాల ఫలితంగానే ఈ ప్రాజెక్టుకు తొలిదశ పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖలోని నిపుణుల మదింపు కమిటీ తిరస్కరించింది.

ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏపీ టెండర్లను ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ డిసెంబర్ 17న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ సైతం దాఖలు చేశాం. వాస్తవానికి బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించినట్టు తెలిసిన వెంటనే కేంద్ర జలశక్తి శాఖ, సీడబ్ల్యూసీ, కృష్ణా బోర్డు, గోదావరి బోర్డు, పీపీఏకి వివిధ స్థాయిల్లో ఫిర్యాదులు చేశాం. సీఎం, నేను లేఖలు సైతం రాశాం. సీడబ్ల్యూసీ నిబంధనల ప్రకారమే ప్రాజెక్టు ప్రతిపాదనలను పరిశీలిస్తామంటూ జలశక్తి శాఖ మంత్రి మాకు హామీ ఇచ్చారు..'అని ఉత్తమ్ తెలిపారు.

**వాటాలకు రక్షణ కోరుతున్నాం..**

'గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం వరద జలాలపై పరీవాహక ప్రాంత రాష్ట్రాలన్నింటికీ హక్కులుంటాయని, ఏకపక్షంగా ఏపీ ఆ జలాలను వాడుకోవడం ట్రిబ్యునల్ తీర్పుకు విరుద్ధమని ఇప్పటికే కేంద్రానికి పలుమార్లు చెప్పాం. కొత్తగా ఏర్పడిన తెలంగాణ అవసరాలు సంపూర్ణంగా తీర్చడానికి వీలుగా ఇంకా పూర్తి స్థాయిలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టలేదు కాబట్టి, ఏపీ బనకచర్ల ప్రాజెక్టు చేపడితే మా న్యాయమైన హక్కులకు నష్టం కలుగుతుందని తెలియజేశాం. 1,486 టీఎంసీల గోదావరి నికర జలాల్లో తెలంగాణకు 968, ఏపీకి 518 టీఎంసీల వాటాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ఎన్నో అడ్డంకులను సృష్టించడంపై, మిగులు జలాలపై లేని హక్కులను సృష్టించుకోవడానికి అక్రమ ప్రాజెక్టులను ఎడాపెడా చేపట్టడంపై కేంద్రానికి ఆందోళన తెలియజేశాం..'అని మంత్రి వివరించారు.

**మూడేళ్లలో 'డిండి'పూర్తి**

చండూరు: బుధవారం నల్లగొండ జిల్లా చండూరు మండలం ఆంగడిపేటలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. మూడేళ్లలో డిండి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు. దీనితో పాటు ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అన్నారు.

**ఏపీ సర్కారుతో కేసీఆర్, హరీశ్ కుమ్మక్కు**

'ఏటా 3 వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, వీటిని ఇరు రాష్ట్రాలు సద్వినియోగం చేసుకోవాలని 2016 సెప్టెంబర్‌లో జరిగిన తొలి అపెక్స్ కౌన్సిల్ భేటీలో నాటి సీఎం కేసీఆర్ చేసిన సూచనల నుంచే పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకి అంకురార్పణ జరిగింది. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం తొలి దశ పనుల కోసం 2018లోనే టెండర్లు ఆహ్వానించినప్పటికీ నాటి సీఎం కేసీఆర్, నీటిపారుదల మంత్రి హరీశ్‌రావు మీనమేషాలు లెక్కించారు.

ట్రిబ్యునల్ కేసులతో సమయాన్ని, వనరులను వృథా చేయకూడదని, దూరదృష్టితో వచ్చే 100 ఏళ్ల అవసరాల కోసం ఆలోచించాలని... 2019 జూలై 28 నాటి సమావేశంలో అప్పటి ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కేసీఆర్ అన్నారు. (దీనికి రుజువుగా పాత వార్తల క్లిప్పింగ్‌లను ఉత్తమ్ మీడియాకు ఇచ్చారు).

ఏపీతో చేసుకున్న ఈ అవగాహనలో భాగంగా ఆ రాష్ట్రం చేపట్టిన అక్రమ ప్రాజెక్టులకు గత బీఆర్ఎస్ సర్కారు సంపూర్ణ సహకారం అందించింది..' అని ఉత్తమ్ ఆరోపించారు. దురుద్దేశంతో ప్రజలను తప్పుదోవపట్టించడానికే హరీశ్‌రావు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

# ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో కొత్త సంవత్సర వేడుకలు

**హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో నూతన సంవత్సరం వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ దంపతులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు ఐఏఎస్ అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.**





# ప్రతిపక్షాలకు కాలమే గుణపాఠం చెబుతుంది



ఈ కబురు: ఖమ్మం కమాన్‌బజార్, : రాష్ట్రంలో అధికారం పోయినా ప్రతిపక్ష నేతల తీరు మారలేదని, వారికి కాలమే గుణపాఠం చెబుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తన సొంత నియోజకవర్గం పాలేరు పరిధిలో విజయం సాధించిన సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని బుధవారం ఖమ్మంలో నిర్వహించారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి కాంగ్రెస్, మిత్రపక్షాల మద్దతుతో గెలిచిన సర్పంచులకు పట్టువస్త్రాలు, జ్ఞాపికలతో ఆయన సత్కరించారు. అనంతరం పొంగులేటి మాట్లాడుతూ... "గత ప్రభుత్వం పదేళ్లు మాటలు, ఊహలతోనే కాలక్షేపం చేసింది. భారత రాష్ట్ర సమితి నాయకులు అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర సాయం లేకున్నా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,500 కోట్లను ఇందిరమ్మ ఇళ్లకు ఖర్చు చేస్తుంది. ప్రస్తుతం గెలిచిన సర్పంచులంతా ప్రజలకు చేరువగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించాలి. గర్వానికి తావు ఇవ్వకుండా బాధ్యతగా పనిచేయాలి. 2025లో తీపిజ్ఞాపకాలు చూశాం. 2026లోనూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలందరి జీవితాల్లో మరిన్ని సంతోషాలు నిండాలి" అని ఆకాంక్షించారు.

# రైలులో వేధింపులు.. బూటుతో కొట్టాను: బ్రిటన్ రాణి



వేధింపులకు సంబంధించి గతంలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని బ్రిటన్ రాణి కెమిల్లా తాజాగా వెల్లడించారు. ఈ అంశంపై తొలిసారి ఆమె బహిరంగంగా మాట్లాడారు. టీనేజీలో ఉన్నప్పుడు రైలులో ఓ వ్యక్తి తనను అసభ్యంగా తాకేందుకు యత్నించగా.. తాను ఎలా ఎదుర్కొన్నదీ తెలిపారు. దీనిపై ఇప్పుడు మాట్లాడటం ద్వారా.. మహిళలపై జరుగుతున్న హింస ఎంత పెద్ద సమస్యో వెలుగులోకి తీసుకురావడమే తన ఉద్దేశమన్నారు.

"1960ల్లో ఓసారి నేను లండన్‌లో రైలులో ప్రయాణిస్తున్నాను. ఆ సమయంలో పుస్తకం చదువుతున్నాను. అంతలోనే పక్కన కూర్చున్న ఓ వ్యక్తి నన్ను అసభ్యంగా తాకేందుకు యత్నించాడు. వెంటనే నేను ప్రతిఘటించాను. బూటు తీసి కొట్టాను. రైలు దిగినప్పుడు.. నా జుట్టు చెదిరిపోవడం, కోటుకు బటన్ లేకపోవడం చూసి ఏం జరిగిందని మా అమ్మ ఆరా తీసింది" అని ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో కెమిల్లా చెప్పారు.

ఆ ఘటన తనను తీవ్ర ఆగ్రహానికి గురిచేసిందన్నారు. ఇతర మహిళలకు ఎదురైన చేదు అనుభవాల గురించి తెలుసుకునేంత వరకు అనేక ఏళ్లపాటు ఈ విషయాన్ని రహస్యంగా ఉంచినట్లు చెప్పారు. గృహ హింస అనేది చాలా కాలంగా ఒక నిషేధిత అంశంగా ఉందని, పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చాలా మందికి తెలియదన్నారు. అందుకే.. అవకాశం దొరికినప్పడల్లా ఈ అంశాలపై మాట్లాడాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ముక్త్

# భారత్‌ను సంపూర్ణం చేస్తాం

తెలంగాణచౌక్(కరీంనగర్), : పశ్చిమబెంగాల్, తమిళనాడు ఎన్నికల అనంతరం భాజపా జాతీయ నాయకత్వం తెలంగాణపై దృష్టి సారించనుందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఈసారి రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ..'తెలంగాణలో భాజపా గెలుపుతో కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తాం. భాజపా కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టుల కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయఢంకా మోగించింది. బెంగాల్‌లో ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, అఘాయిత్యాలకు పాల్పడుతున్నా..నెరవకుండా భాజపా, మహిళా మోర్చా కార్యకర్తలు అక్కడి ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. ఇక్కడ కేంద్ర నిధులతోనే కార్పొరేషన్, పురపాలికల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో పురపాలికలకు నిధులు ఇవ్వలేదు. వచ్చే పరిషత్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి ఓట్లు వేస్తే డ్రెయినేజీలో వేసినట్లే. భాజపాను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతాం. పురపాలికల్లో బోగస్ ఓట్లు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. అవి నిజమైతే ఫిర్యాదు చేయాలి' అని మంత్రి పేర్కొన్నారు.



# కేంద్రం కీలక ప్రకటన.. వొడాఫోన్ ఐడియాకు బిగ్ రిలీఫ్!




దిల్లీ: అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలికాం కంపెనీ వొడాఫోన్ఐడియాకు (Vodafone Idea) కేంద్ర క్యాబినెట్ భారీ ఊరట కల్పించింది. సర్దుబాటు చేసిన స్థూల ఆదాయాలకు (ఏజీఆర్) సంబంధించి రూ.87,695 కోట్ల బకాయిలను ఫ్రీజ్ చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మొత్తాన్ని 203241 మధ్య చెల్లించేలా వెసులుబాటు కల్పించింది. అంటే ఈ మొత్తాన్ని వొడాఫోన్ ఐడియా ఇప్పటికిప్పుడు చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ మద్దతు కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వొడాఫోన్ ఐడియాకు ఇది ఊరట కల్పించే అంశం.

మారటోరియం పీరియడ్‌కు గానూ బకాయిలపైనా వొడాఫోన్ ఐడియా వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. అంతేకాదు నిలుపుదల చేసిన బకాయిలను టెలికాం విభాగం పునః మదింపు చేస్తుంది. దీనిపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తుది నిర్ణయం తీసుకోనుంది. 201718, 201819 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఏజీఆర్ బకాయిలు మాత్రం 202526 నుంచి 203031 మధ్య యథాతథంగా చెల్లించాల్సి ఉంటుంది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 49% వాటా ఉంది. దీంతో పాటు 20 కోట్ల మంది చందాదారులు ఈ నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నారు. వారి ప్రయోజనాలు, టెలికాం రంగంలో పోటీ ఉండాలన్న ఉద్దేశంతో కేబినెట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

వొడాఫోన్ ఐడియా షేర్లు 15 శాతం డౌన్

వాస్తవానికి ఈ శుభవార్త ఉంటుందని మదుపర్లు ముందుగానే ఊహించారు. దీంతో బుధవారం వొడాఫోన్ ఐడియా షేర్లు 4 శాతం మేర పెరిగి రూ.12.50 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని తాకాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా నిర్ణయం వెలువడకపోవడంతో ఒక్కసారిగా పతనం అయ్యాయి. మొత్తం బకాయిల్లో కనీసం సగమైనా ప్రభుత్వం రద్దు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేశాయి. అంచనాలు అనుగుణంగా నిర్ణయాలు లేకపోవడంతో క్యాబినెట్ నిర్ణయం వెలువడిన వెంటనే వీఐ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. మధ్యాహ్నం 2.30 గంటల సమయానికి 15 శాతం నష్టపోయి రూ.10.25 శాతం వద్ద వొడాఫోన్ ఐడియా షేర్లు

## దిగొచ్చిన కనకం ధరలు.. తులం ఎంతంటే..

ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు(Today Gold Rate) తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈరోజు బంగారం, వెండి ధరలు(Today Silver Rate) ఎలా ఉన్నాయో కింద తెలుసుకుందాం.



## ఒక్క యాప్: రైల్లో పోయిన ఐప్యాడ్ దొరికిందిలా..



రైల్లో ప్రయాణించేటప్పుడు.. కొన్ని సందర్భాల్లో విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్స్ ఇతరత్రా మరిచిపోయే అవకాశం ఉంది. వాటిని తిరిగి పొందటం ఒకప్పుడు కష్టంగా ఉండేది. అయితే ఇప్పుడున్న టెక్నాలజీకి అదేం పెద్ద కష్టమేమీ కాదు. ఇలాంటి సంఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది.

డిసెంబర్ 27న దక్షిణ ఎక్స్‌ప్రెస్‌లో భోపాల్‌కు వెళుతున్నప్పుడు తన ఐప్యాడ్‌ను మర్చిపోయానని ఎక్స్ యూజర్ 'దియా' వెల్లడించారు. ట్రైన్ దిగిన ఒక గంట తరువాత మరిచిపోయిన విషయం గ్రహించి, చాలా బాధపడినట్లు ఆమె వెల్లడించారు. రైల్లో మరిచిపోయిన తన ఐప్యాడ్ తిరిగిపొందటానికి.. రైల్వే హెల్ప్‌లైన్ (#139)కు కాల్ చేసి, RailMadad యాప్ ద్వారా ఫిర్యాదు చేసింది. దీనికి స్పందించిన సిబ్బంది.. ట్రైన్ వివరాలు, కోచ్ నెంబర్ ఆధారంగా ఆమె ఐప్యాడ్ గుర్తించారు. ఆ తరువాత ఆమెకు కాల్ చేసి దానిని అప్పగించారు. ఈ విషయాన్ని దియా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు.

ఐప్యాడ్ తిరిగి పొందటంతో దియా చాలా సంతోషించింది. సిబ్బందికి కృతజ్ఞత చెబుతూ.. మరో ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. తమకు ఎదురైన సంఘటనల గురించి కూడా వెల్లడించారు.

## $19 నుంచి 7.55 లక్షల డాలర్ల స్థాయికి.. వారెన్ బఫెట్ సక్సెస్ స్టోరీ ఇది..



వారెన్ బఫెట్.. ప్రపంచ దిగ్గజ మదుపరిగా ఎంతో మందికి సుపరిచితమైన పేరు. ఆరు దశాబ్దాల పాటు బెర్క్‌షైర్ హాత్‌వే కంపెనీని నడిపించిన ఆయన.. నేడు ఆ బాధ్యతల నుంచి దిగిపోనున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో బఫెట్ (Warren Buffett) నాయకత్వాన్ని ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ కంపెనీ (Berkshire Hathaway) షేరు విలువ చూస్తే సరిపోతుంది. 60 ఏళ్ల క్రితం కేవలం 19 డాలర్లుగా ఉన్న హాత్‌వే షేరు విలువ.. ఇప్పుడు ఏకంగా 7.55 లక్షల డాలర్లకు పెరిగింది.

**నష్టాల్లో పగ్గాలు అందుకొని..**

అమెరికా కంపెనీ అయిన బెర్క్‌షైర్ హాత్‌వే సీఈఓ పగ్గాలను వారెన్ బఫెట్ 1965లో అందుకున్నారు. ఆ సమయంలో ఈ సంస్థ కేవలం నష్టాల్లో ఉన్న ఓ టెక్స్‌టైల్ మిల్లు మాత్రమే. అప్పటికి ఆ కంపెనీ షేరు 19 డాలర్ల వద్ద ట్రేడ్ అయ్యింది. తొలి దశాబ్దంలో బఫెట్ నాయకత్వంలో కంపెనీలో పెద్దగా చెప్పుకోదగిన మార్పులేం చోటుచేసుకోలేదు. సంస్థ పునర్‌నిర్మాణం, మూలధన వ్యయాల్లో క్రమశిక్షణ వంటి అంశాలపైనే ఆయన దృష్టిపెట్టారు.

**విమర్శలొచ్చినా..**

అయితే, 1970 చివర్లో మాత్రం ఆయన మార్క్ కనబడింది. వస్త్ర పరిశ్రమగా ఉన్న బెర్క్‌షైర్ హాత్‌వేను బీమా రంగం వైపు తీసుకెళ్లారు. నేషనల్ ఐడెమ్నిటీ, జీఈఐసీవో వంటి బీమా కంపెనీలను కొనుగోలు చేశారు. దీంతో హాత్‌వేకు మంచి ప్రచారం లభించింది. ఇక, 1990ల్లో బఫెట్ తీసుకున్న మరో నిర్ణయం.. తన కంపెనీని లాభాల వైపు నడిపించింది. కోకాకోలా, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి సంస్థల్లో బెర్క్‌షైర్ పెట్టుబడులు పెట్టడంతో కంపెనీ షేరు విలువ అమాంతం పెరిగింది. అయితే, ఇతర కంపెనీలు ఇంటర్నెట్‌పై దృష్టిసారిస్తున్న సమయంలో.. ఆయన ఈ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడంపై అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ బఫెట్ వెనకడుగు వేయలేదు.

ఇక, 2008లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నెలకొన్న సమయంలో బెర్క్‌షైర్ మాత్రం దూకుడుగా వ్యవహరించింది. గోల్డ్‌మన్ శాచ్స్, జనరల్ ఎలక్ట్రిక్ వంటి సంస్థలతో డీల్స్ కుదుర్చుకుంది. ఇక అప్పటి నుంచి బఫెట్ కంపెనీ వెనుదిరిగి చూడలేదు. బీమా, రైల్‌రోడ్స్, ఎనర్జీ, తయారీ, ఈక్విటీ ఇలా వైవిధ్య రంగాల్లో కంపెనీ పెట్టుబడులు బెర్క్‌షైర్‌కు కలిసొచ్చాయి. దీంతో షేరు విలువ దూసుకెళ్లింది.

ప్రస్తుతం అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో బెర్క్‌షైర్ క్లాస్‌ఎ షేరు విలువ దాదాపు 7,55,000 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది కేవలం కాలానుగుణంగా వచ్చిన మార్పు మాత్రమే కాదు.. తన శ్రమ, పట్టుదలతో ఓ ఆర్థిక సామ్రాజ్యాన్ని సృష్టించిన బఫెట్ నాయకత్వానికి నిలువెత్తు ఉదాహరణ అని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గిగ్ వర్కర్ల సమ్మె: స్విగ్గీ, జొమాటో ప్రోత్సాహకాలు?





దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్లు సమ్మె చేస్తున్న నేపథ్యంలో... కంపెనీలు కార్యకలాపాలకు అంతరాయాలు కలగకుండా ఉండేదుకు చర్యలు తీసుకున్నాయి. ఇందులో భాగంగానే.. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లైన స్విగ్గీ & జొమాటోలు పీక్ అవర్స్.. సంవత్సరాంతపు రోజులలో డెలివరీ కార్మికులకు అధిక ప్రోత్సాహకాలను ప్రవేశపెట్టాయి.జీతం, పని పరిస్థితులు, సామాజిక భద్రత లేకపోవడాన్ని నిరసిస్తూ డిసెంబర్ 25, డిసెంబర్ 31 తేదీలలో డెలివరీ వర్కర్ యూనియన్లు సమ్మెలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ ప్రోత్సాహకాల ప్రకటన వెలువడింది. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య రద్దీ సమయాల్లో జొమాటో డెలివరీ భాగస్వాములకు ఒక్కో ఆర్డర్‌కు రూ.120–150 చెల్లింపులను ఆఫర్ చేసినట్లు కార్మికులు.. ఈ విషయం తెలిసిన వ్యక్తులకు పంపిన సందేశాలు చెబుతున్నాయి.తాజా ప్రోత్సాహకాల ప్రకారం.. డెలివరీ ఏజెంట్లు సగటున 3000 రూపాయల వరకు సంపాదించుకోవచ్చు. అంతేకాకుండా.. క్యాన్సిలేషన్లు లేదా ఆర్డర్ తీసుకోకపోయిన సందర్భాల్లో సాధారణంగా విధించే పెనాల్టీలను కూడా అమలు చేయబోమని హామీ ఇచ్చినట్లు సమాచారం. దీనిద్వారా.. ఎక్కువ మంది డెలివరీ ఏజెంట్లు పనికి రావాలని సంస్థలు ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. నూతన సంవత్సరం సందర్భంగా, స్విగ్గీ కూడా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 12 గంటల మధ్య రూ. 2,000 వరకు పీక్-అవర్ ఆదాయాన్ని ప్రకటిస్తోంది.

ఇదీ చదవండి: కేంద్రం కీలక ప్రకటన.. వొడాఫోన్ ఐడియాకు బిగ్ రిలీఫ్!

ఇకపోతే.. డిసెంబర్ 25న సమ్మె చేపట్టిన గిగ్ వర్కర్లు.. మరోమారు ఈరోజు పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొన్నారు. మెరుగైన చెల్లింపులు, మెరుగైన పని పరిస్థితులను మాత్రమే కాకుండా.. 10 నిమిషాల డెలివరీ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లక్షలాది మంది కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (TGPWU), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ (IFAT) పేర్కొన్నాయి.

# 'టాక్సిక్'లో నయనతార.ఆకట్టుకుంటున్న లుక్




నిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు.వివాదంపై స్పందించిన దీపికా పదుకొణె.. ఏమన్నారంటే!ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.

# అంతటా లాభం.. అక్కడ మాత్రం 'ధురంధర్'కు రూ.90 కోట్లు నష్టం



ఈ ఏడాది చివర్లో బాలీవుడ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది 'ధురంధర్' (Dhurandhar). మామూలు అంచనాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలై భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. అయితే ఒక్క ప్రాంతంలో మాత్రం ఈ సినిమా నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. డిసెంబర్ 5న భారత్‌తో సహా.. యూరప్, ఉత్తర అమెరికా దేశాల్లో ఈ చిత్రం విడుదలైంది. కానీ, పశ్చిమాసియాలో మాత్రం దీనిపై నిషేధం విధించారు. గల్ఫ్ మార్కెట్‌లో ఈ చిత్రం విడుదల కాకపోవడంతో నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. దాదాపు రూ.90కోట్లు నష్టం వాటిల్లినట్లు విదేశీ పంపిణీదారు ప్రణబ్ కపాడియా తెలిపారు. ''యాక్షన్ చిత్రాలు గల్ఫ్ దేశాల్లో మంచి ఆదరణను సొంతం చేసుకుంటాయి. ఈ సినిమాను కూడా అక్కడి ప్రజలు ఆదరిస్తారని విడుదల చేయాలనుకున్నాం. కానీ, మా ప్రయత్నాలు ఫలించలేదు. అక్కడ విడుదల కాకపోవడంతో సుమారు రూ.90 కోట్లు నష్టపోయాం. ఈ విషయంలో ఏమీ మాట్లాడలేం. అందరి మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత మాపై ఉంటుంది'' అని ప్రణబ్ కపాడియా చెప్పారు. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ ఈ సినిమా విడుదల కాని విషయం తెలిసిందే. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. గల్ఫ్‌లో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ ఈ సినిమా ఇక్కడ మాత్రం కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఇప్పటివరకూ రూ.1,100 కోట్లు వసూలు చేసింది

# ఎన్టీఆర్‌కు ప్రైవసీ హక్కుల రక్షణ.. ఢిల్లీ హైకోర్టు ఆదేశం



ఢిల్లీ: ఎన్టీఆర్ ప్రైవసీ హక్కులకు భంగం కలగకుండా చూడాలని పలు వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ వేదికలను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ జరిగే వరకూ కృత్రిమ మేధ, డీప్ ఫేక్‌లను వినియోగించి ఆయన పేరు, చిత్రాలను, వీడియోలను, గుర్తులను వాడవద్దని 17 సంస్థలకు జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోడా ధర్మాసనం ఈ నెల 22వ తేదీన ఆదేశాలు జారీ చేసింది. తన అనుమతి లేకుండా తన పేరు, చిత్రాలను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుతున్నారని, దీనివల్ల తన హక్కులకు భంగం కలుగుతోందని ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ఫిర్యాదుదారు పేరు, చిత్రాలు రక్షణ కల్పించాల్సిన అంశాల కిందకు వస్తాయని, ఆయన వ్యక్తిగత హక్కులను రక్షించాల్సి ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంలో ఇంజంక్షన్ ఉత్తర్వులకు ఆయన అర్హుడేనని స్పష్టం చేసింది.

దేశంలో ఆయన అందరికీ సుపరిచిత నటుడని, ఎంతో గుడ్‌విల్, గౌరవం సంపాదించుకున్నారని, సెలబ్రిటీ హోదా కలిగి ఉన్నారని అభిప్రాయపడింది. ఆయన ప్రైవసీ హక్కులను రక్షించకపోతే ఆయనకు సరిదిద్దలేని నష్టం జరుగుతుందని స్పష్టం చేసింది. వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ సంస్థలతోపాటు జాన్ డో లాంటి వ్యక్తులను (ఊరూపేరూ తెలియనివారు సెలబ్రిటీల పేర్లను దుర్వినియోగం చేసేవారు) ఆయన పేరు, చిత్రాలను వాడకుండా నిషేధించింది. తదుపరి విచారణను మే 19వ తేదీకి వాయిదా వేసింది. ఈ తీర్పుపై ఎన్టీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ న్యాయ వ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు. తన తరఫున వాదనలను వినిపించిన సుప్రీం కోర్టు న్యాయవాదులు బాలజానకి శ్రీనివాసన్, అల్కా డాకర్, రాజేందర్‌ల కృషిని కొనియాడారు.


# 'వామ్మో.. వాయ్యో..'

## ఇద్దరు భామలతో రవితేజ మాస్ బీట్ ప్రోమో




వితేజ (Ravi Teja) కథానాయకుడిగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందుతున్న ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. (Bhartha Mahasayulaku Wignyapthi) ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా 'వామ్మో.. వాయ్యో..' అంటూ సాగే లిరికల్ సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పూర్తి పాటను జనవరి 2న విడుదల చేయనున్నారు. భీమ్స్ సిసిరోలియా స్వరాలు సమకూర్చిన ఈ పాటకు దేవ్ పవార్ సాహిత్యం అందించారు. స్వాతిరెడ్డి ఆలపించారు.

# అమ్మాయిలు.. పెళ్లికి తొందరొద్దు, చాలా లైఫ్ ఉంది!



అమ్మాయిలు.. మీకు చాలా లైఫ్ ఉంది.. వెంటనే పెళ్లి చేసుకోకండి అంటోంది బాలీవుడ్ బ్యూటీ మలైకా అరోరా. తనకు 25వ ఏటనే పెళ్లయిందని, ఆ తప్పు మరెవరూ చేయకూడదంటోంది. ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మలైకా మాట్లాడుతూ.. చిన్న వయసులో పెళ్లి చేసుకోకండి.. దయచేసి ఆ తప్పు చేయకండి. నేను అదే తప్పు చేశాను. కాకపోతే నా వైవాహిక జీవితంలో జరిగిన ఓ అందమైన విషయం ఏంటంటే బిడ్డను కనడం.

వర్కవుట్ కాలేదు

అయినప్పటికీ నేను చెప్పేది ఒక్కటే ముందు లైఫ్‌ను ఆస్వాదించండి.. స్థిరపడేందుకు కొంత సమయం తీసుకోండి. ఆర్థికంగా, మానసికంగా స్వేచ్ఛ లభించాక జీవితంలో పెళ్లి చేసుకుని సెటిల్ అవండి అని సలహా ఇచ్చింది. ఇంకా మాట్లాడుతూ.. పెళ్లి అనే సాంప్రదాయాన్ని నేను బలంగా నమ్ముతాను. కానీ ఎందుకో మరి నా విషయంలో వర్కవుట్ కాలేదు. విడిపోయాం.. నేను అక్కడే ఆగిపోకుండా జీవితంలో ముందుకు సాగాను.

ప్రేమను పొందడం ఇష్టం

కొందరితో ప్రేమలో పడ్డాను. కానీ ఎన్నడూ విసుగుచెందలేను. ఇప్పటికీ నా లైఫ్‌ను నేను ఆస్వాదిస్తున్నాను. ప్రేమ అనే ఆలోచన నాకెంతో ఇష్టం. ప్రేమను పంచడం, పొందడం భలే ఇష్టం. అలా అని ఇప్పుడు నేను ప్రేమ కోసం ఎదురుచూడటం లేదు. ఒకవేళ అది నా ఇంటి తలుపు తడితే దాన్ని కాదనలేను, తప్పకుండా ఆహ్వానిస్తాను అని చెప్పుకొచ్చింది.

పెళ్లి విడాకులు

చయ్య చయ్య, కెవ్వు కేక వంటి ఐటం సాంగ్స్‌తో పాపులర్ అయిన మలైకా అరోరా.. 25 ఏళ్ల వయసులోనే పెళ్లి చేసుకుంది. సల్మాన్ ఖాన్ సోదరుడు, నటుడు అర్బాజ్ ఖాన్‌ను పెళ్లాడింది. వీరికి కుమారుడు అర్హాన్ ఖాన్ సంతానం. కొంత కాలానికి మలైకా అర్బాజ్ దంపతుల మధ్య భేదాభిప్రాయాలు రావడంతో 2017లో విడిపోయారు. తర్వాత అర్బాజ్ మేకప్ ఆర్టిస్ట్ షురా ఖాన్‌ను వివాహం చేసుకున్నాడు. మలైకా.. హీరో అర్జున్ కపూర్‌తో ప్రేమాయణం నడిపింది, కానీ వీరి బంధం పెళ్లి పట్టాలెక్కేలోపు బ్రేకప్ చెప్పుకున్నారు.

# స్టేజ్‌పై కన్నీరు.. ప్రభాస్ ఏమన్నారంటే: మారుతి పంచుకున్న విశేషాలు



ఇటీవల జరిగిన 'ది రాజాసాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మారుతి భావోద్వేగానికి గురైన విషయం తెలిసిందే. ప్రభాస్ గురించి చెబుతూ.. 'మీరు ఎదురుగా ఉంటే నా వల్ల కాదు..' అంటూ ఆయన భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే ప్రభాస్ వేదిక పైకి వచ్చి మారుతిని ఓదార్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరలైంది. తాజాగా మారుతి ఓ ఇంటర్వ్యూలో దాని గురించి మాట్లాడారు.

''నేను ఆ సమయంలో ప్రభాస్ వేదిక పైకి వస్తారని అనుకోలేదు. నేను ఎమోషనల్ కాగానే ఆయన స్టేజ్ పైకి వచ్చి వెనకనుంచి హగ్ చేసుకున్నారు. వెంటనే 'సారీ డార్లింగ్' అని చెప్పా. 'ఫర్వాలేదు. ఈ కన్నీరు హృదయంలో నుంచి వచ్చేవి. నువ్వు ఎమోషనల్ అవుతావని ముందే ఊహించాను. నేను స్టేజ్ పైకి ఆలస్యంగా వచ్చాను. ముందే రావాల్సింది' అని ప్రభాస్ అన్నారు. ఎంత కంట్రోల్ చేసుకున్నా ఎమోషన్ ఆగలేదు'' అని మారుతి తెలిపారు.

అంతటా లాభం.. అక్కడ మాత్రం 'ధురంధర్'కు రూ.90 కోట్లు నష్టం

'' ది రాజాసాబ్' కథను చెప్పడానికి ప్రభాస్ దగ్గరకు వెళ్లినప్పుడు ఆయన 'ఆదిపురుష్' సెట్‌లో రాముడి గెటప్‌లో ఉన్నారు. వినోదాత్మక కథ ఉంటే చెప్పమన్నారు. హారర్ కామెడీ కథ ఉందని చెప్పా. ఆయన వెంటనే ఓకే అన్నారు. ఆయన ఓకే చెప్పిన తర్వాత నేను స్టోరీలో మార్పులు చేసి ఫాంటసీ ఎలిమెంట్స్ యాడ్ చేశాను. ఇప్పటివరకూ ఇండియన్ స్క్రీన్ మీద హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదు. ఇదే మొదటి చిత్రం అవుతుంది. కథ రాయడానికి సంవత్సరం పట్టింది. ఏడాదిన్నర పాటు మేకింగ్.. పోస్ట్‌ప్రొడక్షన్‌కు కూడా 7 నెలలు పట్టింది. మొత్తం సినిమా నాలుగు గంటలకు పైగా వచ్చింది'' అని మారుతి తెలిపారు.

# ఇది చాలా అవమానకరం... రోజుకు 40 డాలర్లేనా!: పాక్ ప్లేయర్లు



లాహోర్: అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్ తొలి దశ మ్యాచ్‌లకు గాను ఇచ్చిన మ్యాచ్ ఫీజుపై పాకిస్తాన్ హాకీ ప్లేయర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ తొలి దశ మ్యాచ్‌ల్లో భాగంగా... ఈ నెల అర్జెంటీనాలో పాకిస్తాన్ జట్టు నాలుగు మ్యాచ్‌లు ఆడింది. వాటికి సంబంధించిన రోజూవారీ భత్యాలు తాజాగా అందించారు.
అయితే ముందు చెప్పిన దాంట్లో మూడో వంతు ఫీజులు కూడా ఇవ్వకపోవడంపై జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాతో జరగనున్న ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ మ్యాచ్‌ల్లో ఆడబోమని వెల్లడించారు.
ఇది చాలా అవమానకరం
'అర్జెంటీనాలో జరిగిన ప్రొ లీగ్ సందర్భంగా రోజుకు 30,000 రూపాయలు ఇస్తామని ముందు చెప్పారు. కానీ దానికి బదులు రోజుకు 11,000 చొప్పున ఇచ్చారు. ఇది చాలా అవమానకరం. అంటే డాలర్ల రూపంలో చూసుకుంటే రోజుకు 110 డాలర్లు ఇస్తామని చెప్పి 40 డాలర్లు కూడా ఇవ్వలేదు.
చెప్పిన దానికి ఇచ్చిన దానికి చాలా తేడా ఉంది' అని ఒక ఆటగాడు పేర్కొన్నాడు. 'ఆటగాళ్లకు 30,000 రూపాయలు రోజూవారీ భత్యం చెల్లించాలనేది పాకిస్తాన్ హాకీ సమాఖ్య విధానం.
మేము ఏమీ చేయలేం
కానీ ప్రొ లీగ్ రెండు దశలకు జట్టు మొత్తం ఖర్చులను పాకిస్తాన్ స్పోర్ట్స్ బోర్డు నిధులు సమకూరుస్తున్నందున ఈ విషయంలో మేము ఏమీ చేయలేం' అని ఎఫ్ఐహెచ్ కార్యదర్శి రాణా ముజాహిద్ పేర్కొన్నాడు. కాగా అర్జెంటీనా

# సూపర్ ఫామ్‌లో సర్ఫరాజ్ ఖాన్.. సీఎస్కేకు అశ్విన్ కీలక సూచన

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా గోవాతో జరిగిన మ్యాచ్‌లో ముంబయి బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ (157; 75 బంతుల్లో 9 ఫోర్లు, 14 సిక్స్‌లు) విధ్వంసం సృష్టించాడు. కేవలం 56 బంతుల్లోనే అతను శతకం అందుకుని వన్డేలు, టీ20ల్లో కూడా ఆడే సత్తా తనకు ఉందని నిరూపించుకున్నాడు. ఇటీవల ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ సర్ఫరాజ్ అదరగొట్టాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఇతను చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ నేపథ్యంలో సీఎస్కేకు మాజీ క్రికెటర్ అశ్విన్ ఓ సూచన చేశాడు. భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతూ సర్ఫరాజ్ భారత జట్టులోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడని, వచ్చే ఐపీఎల్ సీజన్‌లో అతడి ఫామ్‌ను చెన్నై సద్వినియోగం చేసుకోవాలన్నాడు. వేలంలో సర్ఫరాజ్‌ను సీఎస్కే రూ.75 లక్షల కనీస ధరకు కొనుగోలు చేసింది.

'సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్ 100*(47), 52(40), 64(25), 73(22) స్కోర్లతో అదరగొట్టాడు. అదే ఊపులో విజయ్ హజారే ట్రోఫీలో ఓ మ్యాచ్‌లో 55(49) రాణించాడు. ఇప్పుడు 14 సిక్సర్‌లతో 75 బంతుల్లోనే 157 పరుగులు చేశాడు. మిడిల్ ఓవర్లలో స్పిన్ బౌలింగ్‌లో స్వీప్, స్లాగ్ స్వీప్ షాట్లతో విరుచుకుపడుతున్నాడు. అతను తలుపు తట్టడం లేదు, దానిని బద్దలు కొట్టాడు. సీఎస్కే తమ ప్లేయింగ్ XIIలోకి సర్ఫరాజ్ (Sarfaraz Khan)ను తీసుకుని అతడి అద్భుతమైన ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవడంపై దృష్టిపెట్టాలి. ఈ సీజన్‌లో సీఎస్కే బ్యాటింగ్ విభాగం బలంగా ఉంది. దీంతో ఎవరిని ఆడించాలి అనే విషయంలో వారికి కొన్ని ఇబ్బందులు ఎదురుకావొచ్చు' అని అశ్విన్ ఎక్స్‌లో పోస్టు పెట్టాడు.

సంజు శాంసన్, ఆయుష్ మాత్రే, రుతురాజ్ గైక్వాడ్, డెవాల్డ్ బ్రెవిస్, ఉర్విల్ పటేల్, కార్తిక్ శర్మ, ప్రశాంత్ వీర్ వంటి ఆటగాళ్లతో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ విభాగం ఈసారి దుర్భేద్యంగా ఉంది. వీరందరిని దాటుకుని సర్ఫరాజ్ తుది జట్టులోకి రావడం కష్టమే. కానీ, ఇంపాక్ట్ ప్లేయర్‌గా అతడికి ఛాన్స్ రావొచ్చు. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 26 నుంచి ప్రారంభంకానున్న విషయం



## సర్ఫరాజ్ ఖాన్ సూపర్ సెంచరీ.. 444 పరుగుల భారీ స్కోర్ సాధించిన ముంబయి

విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా జైపూర్ వేదికగా ముంబయి, గోవా తలపడుతున్నాయి. టాస్ గెలిచిన గోవా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముంబయి మొదట బ్యాటింగ్ ప్రారంభించింది. నిర్ణీత 50 ఓవర్లలో ముంబయి 8 వికెట్ల నష్టానికి 444 పరుగుల భారీ స్కోర్ సాధించింది. సర్ఫరాజ్ ఖాన్ సూపర్ సెంచరీతో సత్తా చాటాడు. కేవలం 56 బంతుల్లోనే 7 ఫోర్లు, 8 సిక్స్‌ల సాయంతో శతకం సాధించాడు. చివరికి 157 (75 బంతుల్లో, 9 ఫోర్లు, 14 సిక్స్‌లు) పరుగులకు పెవిలియన్‌కు చేరాడు. బీసీసీఐ సెలక్టర్లపై ఒత్తిడి పెంచే ఇన్నింగ్స్ ఆడాడు. టీమ్ఇండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ (46; 64 బంతుల్లో, 6 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. సర్ఫరాజ్ ఖాన్ సోదరుడు ముషీర్ ఖాన్ (60; 66 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. వికెట్ కీపర్ హార్దిక్ తమోర్ (53; 28 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. అంగ్క్రిష్ రఘువంశీ (11), సిద్దేశ్ లాడ్ (17), కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ (27), షామ్స్ ములానీ (22) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. తనుష్ కొటియన్ (23*), తుషార్ దేశ్‌పాండే (7*) నాటౌట్‌గా నిలిచారు. గోవా బౌలర్లలో దర్శన్ 3, లలిత్ యాదవ్, వాసుకి కౌశిక్ తలో రెండు, దీపరాజ్ ఒక వికెట్




# అఫ్గాన్‌కు రషీద్ సారథ్యం



కాబుల్: భారత్, శ్రీలంక ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్‌లో తలపడే అఫ్గానిస్థాన్ జట్టుకు లెగ్‌స్పిన్నర్ రషీద్ ఖాన్ సారథ్యం వహించనున్నాడు. ఫిబ్రవరి 7న ఆరంభమయ్యే ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగే 15 మంది సభ్యుల అఫ్గాన్ జట్టును బుధవారం సెలక్టర్లు ఎంపిక చేశారు. ఈ జట్టుకు ఇబ్రహీం జద్రాన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. భుజం గాయం నుంచి కోలుకున్న పేసర్ నవీనుల్ హక్‌తో పాటు లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఫజల్‌హక్ ఫారూఖీని కూడా టీమ్‌లోకి ఎంపిక చేశారు. ఆల్‌రౌండర్ గుల్బాదిన్ నైబ్, ఆఫ్ స్పిన్నర్ ముజీబ్ రెహ్మాన్ పునరాగమనం చేశారు. మిస్టరీ స్పిన్నర్ గజన్‌ఫర్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. జనవరి 19న వెస్టిండీస్‌తో ఆరంభమయ్యే మూడు టీ20ల సిరీస్‌లోనూ ఇదే అఫ్గాన్ జట్టు ఆడుతుంది.
అఫ్గానిస్థాన్ జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్ (వైస్ కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, మహ్మద్ ఇషాక్, సెదిఖుల్లా అటల్, దార్విష్ రసూల్, షాహీదుల్లా కమల్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, గుల్బాదిన్ నైబ్, మహ్మద్ నబి, నూర్ అహ్మద్, ముజీబ్ రెహ్మాన్, నవీనుల్ హక్, ఫజల్‌హక్ ఫారూఖీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్ రిజర్వ్‌లు: గజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్, జియావుర్ రెహ్మాన్.

# దుమ్మురేపిన కిల్లర్ మిల్లర్.. బోణీ కొట్టిన రాయల్స్



సౌతాఫ్రికా టీ20 లీగ్ 202526లో పార్ల్ రాయల్స్ బోణీ కొట్టింది. సన్‌రైజర్స్ ఈస్టర్న్‌కేప్‌తో ఇవాళ (డిసెంబర్ 31) జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత రాయల్స్ బౌలర్లు చేలరేగిపోయారు. ఆతర్వాత కెప్టెన్ డేవిడ్ మిల్లర్ సుడిగాలి ఇన్నింగ్స్ (38 బంతుల్లో 71 నాటౌట్; 4 ఫోర్లు, 5 సిక్సర్లు) ఆడి రాయల్స్‌ను గెలిపించాడు. ప్రస్తుత ఎడిషన్‌లో రాయల్స్‌కు ఇది విజయం కాగా.. ఈస్టర్న్‌కేప్‌కు తొలి పరాజయం.
పూర్తి వివరాల్లోకి వెళితే.. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఈస్టర్న్‌కేప్‌కు రాయల్స్ బౌలర్లు చుక్కలు చూపించారు. మొకొయెనా (40344), ఓట్నీల్ బార్ట్‌మన్ (40363), ఫోర్టుయిన్ (40160), ముజీబ్ రెహ్మాన్ (40301), డెలానో పొట్గిటర్ (20151) ధాటికి ఈస్టర్న్‌కేప్ 149 పరుగులకే చాపచుట్టేసింది. ఈస్టర్న్‌కేప్ ఇన్నింగ్స్‌లో జోర్డన్ హెర్మన్ (47) టాప్ స్కోరర్‌గా నిలువగా..బెయిర్‌స్టో (33) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. మిగతా బ్యాటర్లలో కెప్టెన్ స్టబ్స్, మార్కో జన్సెన్ తలో 17, బ్రీట్జ్కీ 13, డికాక్ 7, గ్రెగరి 5, ముత్తుసామి 2, నోర్జే 4, రత్నాయకే 1 (నాటౌట్) పరుగులు చేశారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో రాయల్స్ కూడా తడబడింది. మిల్నే (40220), జన్సెన్ (40252), నోర్జే (40212) పొదుపుగా బౌలింగ్ చేశారు. అయితే డేవిడ్ మిల్లర్.. కీగన్ లయన్ (45) సాయంతో రాయల్స్‌ను విజయ తీరాలకు చేర్చాడు. రాయల్స్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. రాయల్స్ ఇన్నింగ్స్‌లో ప్రిటోరియస్ (11), ట్రైబ్ (7), హెర్మన్ (9), వెర్రెన్ (3) విఫలమయ్యారు.

# 2026లో టీమిండియా ఆడబోయే మ్యాచ్‌లు ఇవే..!

025 సంవత్సరం మరి కొద్ది గంటల్లో ముగియనున్న నేపథ్యంలో వచ్చే ఏడాది భారత పురుషుల క్రికెట్ జట్టు ఆడబోయే మ్యాచ్‌లపై ఓ లుక్కేద్దాం. 2026లో టీమిండియా చాలా బిజీగా గడపనుంది.

స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌లు మొదలుకొని, స్వదేశంలోనే జరిగే టీ20 ప్రపంచకప్, ఆతర్వాత ఇంగ్లండ్ పర్యటనలో పరిమిత ఓవర్ల సిరీస్‌లు.. ఆతర్వాత స్వదేశంలోనే ఆఫ్ఘనిస్తాన్‌తో పరిమిత ఓవర్ల సిరీస్.. ఆతర్వాత స్వదేశంలోనే వెస్టిండీస్‌తో వన్డే సిరీస్, దాని తర్వాత న్యూజిలాండ్ పర్యటన.. సంవత్సరాంతంలో స్వదేశంలోనే శ్రీలంకతో సిరీస్.. ఇలా, ఈ ఏడాదంతా టీమిండియా బిజీబిజీగా గడపనుంది.

వచ్చే ఏడాది టీమిండియా షెడ్యూల్ ఇదే...

జనవరి, 2026: న్యూజిలాండ్ టూర్ ఆఫ్ ఇండియా

3 వన్డేలు, 5 టీ20లు

ఫిబ్రవరి, మార్చి: ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్

మార్చి నుంచి మే మధ్యలో ఐపీఎల్ 2026

జూన్‌లో ఆఫ్ఘనిస్తాన్ టూర్ ఆఫ్ ఇండియా

1 టెస్టు, 3 వన్డేలు

జులైలో టీమిండియా టూర్ ఆఫ్ ఇంగ్లండ్

5 టీ20లు, 3 వన్డేలు

ఆగస్టులో టీమిండియా టూర్ ఆఫ్ శ్రీలంక

2 టెస్టులు

సెప్టెంబర్‌లో టీమిండియా వర్సెస్ ఆఫ్ఘనిస్తాన్ (తటస్థ వేదిక)

3 టీ20లు

సెప్టెంబర్, అక్టోబర్‌లో వెస్టిండీస్ టూర్ ఆఫ్ ఇండియా

3 వన్డేలు, 5 టీ20లు

సెప్టెంబర్ 19-అక్టోబర్ 4: ఆసియా క్రీడలు 2026

అక్టోబర్-నవంబర్‌లో టీమిండియా టూర్ ఆఫ్ న్యూజిలాండ్

2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20లు

డిసెంబర్‌లో శ్రీలంక టూర్ ఆఫ్ ఇండియా

3 వన్డేలు, 3 టీ20లు



# గుగులోత్ సౌమ్య 'హ్యాట్రిక్'



కోల్‌కతా: భారత మహిళల ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ ప్లేయర్ గుగులోత్ సౌమ్య... భారత మహిళల లీగ్ (ఐడబ్ల్యూఎల్)లో 'హ్యాట్రిక్'తో విజృంభించింది. లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు తరపున ఆడుతున్న గుగులోత్ సౌమ్య... మ్యాచ్ ఆరంభం నుంచి చివరి వరకు తన ఆటతీరుతో కట్టిపడేసింది. సౌమ్యతో పాటు ఫాజిలా కూడా హ్యాట్రిక్ గోల్స్ కొట్టడంతో... భారత మహిళల లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు రికార్డు విజయం ఖాతాలో వేసుకుంది. లీగ్‌లో భాగంగా మంగళవారం జరిగిన నాలుగో రౌండ్ మ్యాచ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు 9-0 గోల్స్ తేడాతో... సెసా ఫుట్‌బాల్ అకాడమీపై విజయం సాధించింది. సౌమ్య (6వ, 54వ, 86వ నిమిషాల్లో) మూడు గోల్స్‌తో దుమ్ము రేపగా... ఫాజిలా ఇక్వాపుట్ (9వ, 22వ, 25వ, 72వ నిమిషాల్లో) నాలుగు గోల్స్‌తో సత్తా చాటింది. సులాజన రౌల్ (18వ నిమిషంలో), రెస్టీ నాన్‌జిరి (40వ నిమిషంలో) చెరో గోల్ చేశారు. డిఫెండింగ్ చాంపియన్ ఈస్ట్ బెంగాల్ జట్టు తమ స్థాయిని ప్రదర్శిస్తూ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించిన ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్ 9 పాయింట్లతో... పట్టిక రెండో స్థానంలో ఉంది. నీతా ఫుట్‌బాల్ అకాడమీ 4 మ్యాచ్‌లాడి మూడు విజయాలు ఒక 'డ్రా'తో 10 పాయింట్లతో 'టాప్'లో ఉంది. తదుపరి మ్యాచ్‌లో శుక్రవారం నీతా ఫుట్‌బాల్ అకాడమీతో ఈస్ట్ బెంగాల్ జట్టు అమీతుమీ తేల్చుకోనుంది.
మ్యాచ్ ఆరంభమైన ఆరో నిమిషంలోనే సుష్మిత చక్కటి అవకాశాన్ని కల్పించుకొని ప్రత్యర్థి పోస్ట్‌పై దాడి చేయగా... ప్రత్యర్థి గోల్‌కీపర్ దాన్ని అడ్డుకుంది. అయితే బాక్స్ సమీపంలో బంతిని అందుకున్న తెలంగాణ స్ట్రయికర్ సౌమ్య... గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టిస్తూ చక్కటి గోల్‌తో ఈస్ట్ బెంగాల్ ఖాతా తెరిచింది. మరో మూడు నిమిషాల తర్వాత సుష్మిత డీప్ నుంచి ఇచ్చిన పాస్‌ను చక్కగా అందుకున్న షాజిలా మరో గోల్‌తో జట్టు స్కోరును రెట్టింపు చేసింది. ఇక అక్కడి నుంచి ఈస్ట్ బెంగాల్ పదేపదే దాడులతో రెచ్చిపోగా... వాటిని అడ్డుకోవడంలో సెసా జట్టు విఫలమైంది. ఈ క్రమంలో మూడు నిమిషాల వ్యవధిలో మరో రెండు గోల్స్ కొట్టిన ఫాజిలా 'హ్యాట్రిక్ పూర్తి చేసుకోగా... సులాజన రౌల్, రెస్టీ చెరో గోల్ సాధించారు. దీంతో హాఫ్ టైమ్ ముగిసే సరికి ఈస్ట్ బెంగాల్ జట్టు 6-0తో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ద్వితీయార్ధంలో సౌమ్య చెలరేగి మరో రెండు గోల్స్ బాదగా... ఫాజిలా మరో గోల్ చేసింది. దీంతో ఈస్ట్‌బెంగాల్ జట్టు భారీ విజయం ఖాతాలో వేసుకుంది. ఈ క్రమంలో ఈస్ట్‌బెంగాల్ జట్టు తరపున ఆల్‌టైమ్ టాప్ గోల్ స్కోరర్ (11)గా సౌమ్య నిలిచింది.